

కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

## అభివృద్ధి, సంక్షేమం చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

రఘునాథపల్లి, నవంబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కాంచనపల్లి గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కుర్మ సంఘం నాయకులు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వీ రమేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో హనుమకొండలో కడియం శ్రీహరి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కడియం గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకే ఓటు వేసేలా ప్రచారం చేయాలని, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## హస్తకళ పై అవగాహన సదస్సు



మాట్లాడుతున్న రాజేశ్

ధర్మసాగర్, నవంబర్ 6 : జౌళిశాఖ మంత్రాలయ వారి హస్తకళ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం జడ్పీహెచ్‌ఎస్ పెద్దపెండ్యాలలో హస్తకళల అవగాహన సదస్సును పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిజైనర్ ఫర్ హ్యాండీక్రాఫ్ట్ అధికారి రాజేశ్ మాట్లాడారు. అంతరించి పోతున్న హస్తకళల గురించి వాటిని ఏ విధంగా కాపాడుకోవాలని, వాటి ఉపయోగంపై పిల్లలకు జీవితంలో ఏ విధంగా ఉపయోగపడుతాయో క్లుప్తంగా వివరించారు. తెలంగాణలోని ఐదు హస్తకళలను ప్రదర్శిస్తూ వాటిని విద్యార్థులకు వివరిస్తూ చెప్పారు. కార్యక్రమంలో ఎంటీఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మాధవి, విమల, జీవి ప్రసాద్, రేణుక ఎంబ్రాయిడింగ్, హ్యాండీక్యాప్ సర్వీస్ సెంటర్‌పై విద్యార్థులకు ప్రదర్శన ద్వారా తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 8న పంథినిలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

ధర్మసాగర్, నవంబర్ 6 : ఈ నెల 8న ఐనవోలు మండలం పంథినిలో విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హనుమకొండ రూరల్ ఏడీ దానయ్య అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ధర్మసాగర్ ఏఈ బస్కే సుధాకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ రూరల్‌కు సంబంధించిన విద్యుత్ సమస్యలు గల వారు పథనిలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొన్ని తమ సమస్యలు తెలిపాలని సూచించారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రత్యర్థులు చేస్తున్న ప్రచారం వృథా..
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశ్
- ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు



ధర్మసాగర్: ముప్పారంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న కడియం యువసేన నాయకులు

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 6 : రానున్న ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి విజయం ఖాయమైందని, ఇది తెలియని ప్రత్యర్థులు అనవసరంగా ప్రచారం చేస్తూ ప్రయాస పడుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేశ్ అన్నారు. సోమవారం మండలంలోని మీదికొండ, రాఘవాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాదాసు వెంకటేశ్, చింతకుంట్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, కేసీఆర్ పాలనలోనే తమ గ్రామాలు అభివృద్ధి చెందాయని, ప్రతి ఇంటికీ రెండు నుంచి మూడు సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదుకుంటున్న దేవుడు కేసీఆర్ అని అలాంటి నాయకుడు మళ్లీ వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని ప్రజలు అంటున్నారని, వారు తెలిపారు. దీనికి తోడుగా ప్రతి గ్రామంపై అవగాహన ఉన్న వ్యక్తి కడియం శ్రీహరి అని, నిజాన్ని నిక్కచ్చిగా చెప్పే వ్యక్తి అని, ఆయనకు అభివృద్ధి, సహా యం చేసే గుణమే కానీ, మోసం చేసే వ్యక్తి కాదని కడి యం హామీ ఇస్తే కచ్చితంగా నెరవేర్చే కడియంకు తాము అండగా ఉంటామని ప్రజలు అంటున్నారని వారు తెలిపారు. ప్రజల నాడి తెలియని కాంగ్రెస్ నాయకులు రాను న్న ఎన్నికల్లో విజయం సాదిస్తామని పగటి కళలు కంటున్నారని వారు ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల గణేశ్, సర్పంచ్‌లు తాటికొండ సురేశ్ కుమార్, పోగుల సారంగపాణి, నాగరబోయిన మణెమ్మా యాదగిరి, ఎంపీటీసీ నర్సింహులు,



లింగాలఘనపురంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మీదికొండ గ్రామ అధ్యక్షుడు గొడుగు సంజీవ, మాజీ మండలాధ్యక్షుడు బాలరాజు, గట్టు రమేశ్, మాజీ సర్పంచ్ హిమబింధు, జోగు కుమారస్వామి పాల్గొన్నారు.

**కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి**
**ఇంటింటా ప్రచారం చేసిన నాయకులు, కార్యకర్తలు**

ధర్మసాగర్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కొసం మండలంలోని ముప్పారం గ్రామంలో



స్టేషన్ ఘన్‌పూర్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశ్

కడియం యువసేన, నారాయణగిరి, పెద్దపెండ్యాల, దేవునూర్, శాయిపేట, తాటికాయాల గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, ఇంటింటా అందుతున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కడియం శ్రీహరి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఇప్పుడు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపు చేయనున్నట్లు వారికి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు పెసరు రమేశ్, మామిడి రవీందర్ యాదవ్, గోనెల రాజయ్య, కొతి సాంబరాజ్ గౌడ్, వెంకట్రాజం, బండి రాజు, సుమన్, సునీల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మనదంతా సీఎం కేసీఆర్ వర్గం..**

లింగాలఘనపురం: మండలంలోని బీఆర్ఎస్ కుటుంబమంతా సీఎం కేసీఆర్ వర్గమని, బహునాయకత్వం ఇక బందని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు. మండలంలోని మందోనిగూడెం, కళ్లెం, మాణిక్యపురం, ఏనెబావి, రామచంద్రగూడెం, సిరిపురం, లింగాలఘనపురాల్లో స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో నూతనంగా పొందుపరచిన పలు అంశాలపై, పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడూ తమకు దశాదిశ నిర్దేశి, అధినాయకుడు, తెలంగాణ ప్రజల మదిలో కొలువై ఉన్న దేవుడు సీఎం కేసీఆరే నన్నారు. ఈ మండలంలో నాయకులు, కార్యకర్తలంతా సీఎం కేసీఆర్ వర్గమే నన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్‌కు కానుకగా అందించి తమ తడాఖా చూపిస్తామని ధీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, గవ్వల మల్లేశం, విండో అధ్యక్షులు మల్గ శ్రీశైలం, ఉపేందర్, నాయకులు చిట్ల భూపాల్‌రెడ్డి, నర్సింగ్ రామకృష్ణ, గుర్రం బాలరాజుగౌడ్, గౌరిగె మల్లయ్య, ఏదునూరి వీరన్న, కేమిడి యాదగిరి, కేమిడి కవితావెంకటేశ్, చిట్ల ఉపేందర్‌రెడ్డి, వంగ నాగరాజు, మోటె వీరస్వామి, మార్పు శ్రీనివాస్‌రెడ్డి, దుంబాల భాస్కర్‌రెడ్డి, కారంపురి చంద్రయ్య, వేముల కృష్ణారెడ్డి, బెజ్జం అశోక్, ఎడ్ల తిరుపతి, శివకృష్ణ, బెజ్జం ఆంజనేయులు, బోయిని శివ, జాగిళ్లపురం అబ్బులు, ఎడ్ల రాజు, ఆకుల లక్ష్మయ్య, బోయిని కుమార్, ఏదునూరి నాగరాజు మల్లయ్య పాల్గొన్నారు.

# గడప గడపకూ అభివృద్ధి, సంక్షేమంపై వివరించాలి

**జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి**

చిల్పూరు, నవంబర్ 6 : గడప గడపకూ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలు తెలపాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని చిన్నపెండ్యాల పార్టీ కార్యాలయంలో పార్టీ మండలాధ్యక్షుడు రమేశ్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనగామ జిల్లా పరిషత్ చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు, చిల్పూరు మండల ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ పాగాల సంపత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గెలుపు కోసం చిల్పూరు మండలంలోని ప్రతి గ్రామంలోని గడప గడపకూ వెళ్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలని సూచించారు. కాంగ్రెస్, బీజేపీ ఎత్తులను చిత్తు చేయాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాలకు అనుగుణంగా మ్యానిఫెస్టోను విడుదల చేశారన్నారు. మూడోసారి కేసీఆర్‌ను సీఎం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, మండల



మాట్లాడుతున్న సంపత్‌రెడ్డి

పార్టీ అధ్యక్షుడు భూక్యా రమేశ్‌నాయక్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ రంజిత్‌రెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, సర్పంచ్‌లు ఉద్దెమారి రాజ్‌కుమార్, పుట్ట అంజలీదేవిందర్‌రెడ్డి, లక్ష్మీఠాకూర్, రవీందర్, కే రవి, బీ రూప్లానాయక్, ఎంపీటీసీలు నర్సింహులు, టీ ఉమాసమ్మయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు సుదర్శన్, వెంకటాస్వామి, జాతీయ చేనేత స్టేషన్‌ఘన్‌పూర్ ఇన్‌చార్జి దామోదర్, మార్కెట్ డైరెక్టర్ రాజన్ బాబు, మాజీ ఎంపీపీ జగన్మోహన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ భూక్యా స్వామినాయక్, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# కడియంకు గౌడ సంఘం నాయకుల మద్దతు

స్టేషన్ ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి గౌడ సంఘం నాయకులు హాజరు కాగా, ముఖ్య అతిథిగా రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు



ధర్మసాగర్ : కడియంకు మద్దతు తెలుపుతున్న ఎస్సీ కాలనీ వాసులు

రమేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేశ్, గడ్డం రాజు మాట్లాడుతూ గౌడ సంఘం నాయకులు ఇప్పటి వరకు ఏ పార్టీకి, ఏ నాయకుడికి ఇలా సంపూర్ణ మద్దతు తెలపలేదన్నారు. నియోజకవర్గంలో పదివేల కుటుంబాలు, సుమారు 36,800 ఓట్లు గౌడ కులస్తులవి ఉన్నాయనీ, అందరి ఓట్లు కడియం శ్రీహరికి పడేలా క్లస్టర్లను ఏర్పాటు చేసుకుని, భారీ మెజార్టీతో కడియం గెలిచేలా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏకాంతం, గొడిషాల సూరజ్, రాష్ట్ర సం యుక్త కార్యదర్శి గట్టేశ్, కేజీకేఎస్ రాష్ట్ర సభ్యుడు వెంకన్న, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు రమేశ్ గౌడ్, సమ్మయ్య, జగన్నాథం, పులి రమేశ్, పులి యాకయ్య, ఐలోని సుధాకర్, శ్రీనివాస్, రమేశ్, సంపత్‌కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

**కడియం శ్రీహరికి మద్దతు తెలిపిన**
**ఎంహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉపేందర్**

ధర్మసాగర్: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి (ఎంహెచ్‌పీఎస్) మాదిగ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మైప



మాట్లాడుతున్న రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్

ఉపేందర్ మాదిగ సోమవారం హనుమకొండలోని ఆయన నివాసంలో కలిశారు. సంఘం కడియం శ్రీహరి గెలుపు కోసం కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. కాగా, మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన ఎస్సీకాలనీ వాసులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మా గ్రామం నుంచి అధిక మెజార్టీ ఓట్లు వేయిస్తామని చెప్పారు. గ్రామ సర్పంచ్ మునిగాల యాకూబ్, ఉప సర్పంచ్ అశోక్, చంద్రశేఖర్, గణేశ్, సాల్మెన్, శ్రీనివాస్, కుమార్, దీనమ్మ పాల్గొన్నారు.